# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 17-10-2024** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **రభి సిజన్ కు సంబందించి ఆరు పంటలకు కనీస మద్దత ధర పెంపును కేంద్రమంత్రి వర్గం ఆమోదించింది.**

2. **ఆంధ్ర ప్రదేశ్ ను ప్రగతి పథంలో నిలిపి ఉంచే ఆరు కొత్త విధానాలకు రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది..**

3. **నైరుతీ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ఈ రోజు చెన్నై సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది.**

4. **హైదరాబాదు నగరంలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసం హైడ్రాకు అధికారాలను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.**

==========================

దేశంలో రైతులకు ప్రయోజనం చేకూరుస్తూ 2025 – 26 రబీ సీజన్ కు ఆరు పంటల కనీస మద్దతు ధరను పెంచాలని కేంద్ర మంత్రి వర్గం నిర్ణయించింది.

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన డిల్లీలో నిన్న జరిగిన మంత్రి వర్గ సమావేశం మరికొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రస్తుతం క్వింటాల్ 2 వేల 275 రూపాయలుగా వున్న గోధుమల మద్దతు ధరను 2 వేల 425 రూపాయలు., ఒక వెయ్యి 850 రూపాయలుగా వున్న బార్లీ ధరను ఒక వెయ్యి 980 రూపాయలు, 5 వేల 440 రూపాయలుగా ఉన్న శనగల ధరను., 5 వేల 650 రూపాయలకు పెంచారు.

క్వింటా 6 వేల 425 రూపాయలుగా ఉన్న కందుల ధరను 6 వేల 7 వందల రూపాయలు., 5 వేల 650 రూపాయలుగా ఉన్న ఆవాల ధరను 5 వేల 950 రూపాయలకు., 5 వేల 8 వందల రూపాయలుగా కుసుముల ధరను 5 వేల 940 రూపాయలకు పెంచారు.

మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయాలను కేంద్ర సమాచార ...,.ప్రసార శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ పాత్రికేయులకు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డియర్ నెస్ అలవెన్స్ ..డి.ఎ., పెన్షనర్లకు డియర్ నెస్ రిలీఫ్.

.డి.ఆర్, ను గత జూలై ఒకటవ తేదీ నుండి చెల్లించాలని కూడా మంత్రి వర్గం నిర్ణయించిందని వివరిస్తూ ........
వాయిస్ ( 36 )

---------------------------

ఆంధ్ర ప్రదేశ్ ను అన్ని రంగాలలో ప్రగతి పథంలో నిలిపి ఉంచేందుకు ఉద్దేశించిన ఆరు కొత్త విధానాలకు రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపిందని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.

వెలగపూడి సచివాలయంలో నిన్న జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశానంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ.... రానున్న ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా నూతన కార్యక్రమానికి శ్రీకారం చూడతామని చెప్పారు “”” థింక్ గ్లోబల్లీ – యాక్ట్ గ్లోబల్లీ “”” అన్న నినాదంతో ముందుకు వెళ్తామని..., ప్రభుత్వం తీసుకు రానున్న ఈ నూతన విధానాలు రాష్ట్ర ప్రగతిని కొత్త పుంతలు తొక్కిస్తాయని తెలిపారు. రాష్ట్రానికి 30 లక్షల కోట్ల రూపాయల మేర పెట్టుబడులు సాధించాలని లక్ష్యం నిర్దేశించుకున్నామని చంద్రబాబు నాయుడు వివరిస్తూ

వాయిస్... ( 31 )

---------------------------

నైరుతీ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో రాయలసీమ .... దక్షిణ కోస్తా జిల్లాలలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు ..., చిత్తూరు ..., తిరుపతి ...., అన్నమయ్య ..., ప్రకాశం ..., పల్నాడు ..., గుంటూరు జిల్లాలలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాయుగుండం ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు వాగులు .., , వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. పల్లపు ప్రాంతాలు జలమయ మయ్యాయి. వాయుగుండం చెన్నైకి 200 కిలో మీటర్లు తూర్పు ఆగ్నేయంగా...., నెల్లూరుకు 270 కిలోమీటర్లు ఆగ్నేయంగా నైరుతీ ...., దానికి ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైంది..ఇది తీవ్ర అల్పపీడనంగా బలహీనపడి ఈ రోజు ఉదయం చెన్నైకి సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ..ఐ.ఎమ్.డి. తెలిపింది. వాయుగుండం తీరం దాటే సమయంలో గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని...., మత్స్య కారులు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని వాతావరణ శాఖ సూచించింది. ప్రకాశం ..., నెల్లూరు...., పల్నాడు ...., గుంటూరు ..., చిత్తూరు ...., తిరుపతి..., కడప...అన్నమయ్య జిల్లాలలో ఆకస్మిక వరదలు సంభవించే అవకాశం ఉందని కూడా వాతావరణ శాఖ హెచ్చరించింది.

---------------------------

వాయుగుండం ప్రభావంతో ప్రకాశం జిల్లాలో ఎదురయ్యే పరిస్థితులను ఎదుర్కోవడానికి ఆంధ్ర ప్రదేశ్ విపత్తు నిర్వహణా బృందం సిద్ధంగా ఉందని బృందం ఆర్.ఎస్.ఐ. వి. సుధాకర్ తెలిపారు. ఆయన ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ

..... వాయిస్ (29)

---------------------------

వాయుగుండం ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా ప్రకాశం ..., చిత్తూరు ...., తిరుపతి ..., అనంతపురం ...., శ్రీ సత్యసాయి ...., శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు...., అన్నమయ్య జిల్లాలలో ఆయా జిల్లాల కలెక్టర్లు ఈ రోజు పాఠశాలలకు సెలవు ప్రకటించారు.

---------------------------

హైదరాబాదులోని పలు ప్రాంతాలలో గత రాత్రి భారీ వర్షం కురిసింది. సికింద్రాబాదు ..., బోయినపల్లి ...., తిరుమలగిరి ..., ఆల్వాల్ ...., ప్యారడైజ్ ...., మారేడుపల్లి ..., చిలకలగూడ తదితర ప్రాంతాలలో కురిసిన వర్షానికి రహదారులు జలమయమయ్యాయి. రహదారులపైకి భారీగా వర్షపు నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

మరొక వైపు .... ఉమ్మడి నిజామాబాదు ...., ఖమ్మం ..., వరంగల్ ..., నల్గొండ ..., మెదక్ జిల్లాలలో ఈ రోజు ..., రేపు తెలికపాటు నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాదు వాతావరణ కేంద్రం తెలిపింది.

---------------------------

హైదరాబాదు నగరంలో ప్రభుత్వ ఆస్తుల ..., చెరువుల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రా సంస్థకు గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ చట్టంలోని అధికారాలను బదిలీ చేస్తూ పురపాలక శాఖ నిన్న ఉత్తర్వులు జారీ చేసింది. .

ఈ అంశంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ వ్యాఖ్యానిస్తూ ... ఇక నుండి ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం హైడ్రానే నోటీసులు జారీ చేస్తుందని చెప్పారు. కూల్చివేతలు ..., స్వాధీనం తదితర అధికారాలన్ని హైడ్రాకు లభించాయని రంగనాథ్ తెలిపారు.

---------------------------

వాయుగుండం ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న ఆంధ్ర ప్రదేశ్ లోని దక్షిణ కోస్తా జిల్లాలలో పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని ఆర్.టి.జి.ఎస్. ప్రధాన కార్యనిర్వహణాధికారి కె.దినేష్ కుమార్ తెలిపారు. వాయుగుండం పరిస్థితిని పరిశీలించేందుకు ఆర్.టి జి.ఎస్. వ్యవస్థ ద్వారా చేస్తున్న ఏర్పాట్లను నిన్న ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా దినేశ్ కుమార్ మాట్లాడుతూ .... అధికంగా వర్షాలు కురిసే జిల్లాలలో మొత్తం 4 వేల 845 సర్వేలెన్స్ కెమరాలను ఏర్పాటు చేశామని .., శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు., ప్రకాశం., తిరుపతి., చిత్తూరు.., కడప జిల్లాలలో ఆర్.టి.జి.ఎస్. సిబ్బంది క్షేత్ర స్థాయిలో పరిస్థితిని. తెలుసుకుంటున్నారని చెప్పారు.

---------------------------

కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ కు కేటాయించిన ఐ. ఏ. ఎస్. అధికారులు కాటా ఆమ్రపాలి ..., రోనాల్డ్ రాస్ ...., ఎ. వాణీ ప్రసాద్ ...., వాకాటి కరుణలను తెలంగాణా ప్రభుత్వం నిన్న రిలీవ్ చేసింది. దీంతో ఈ అధికారులు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి పని చేయనున్నారు. ఈ అధికారులు ఆంధ్ర ప్రదేశ్ కు వెళ్లవలసిందేనని డిపార్ట్ మెంట్ ఆఫ్ పర్సనల్ ట్రైనింగ్ విభాగం ...డి.ఓ.పి.టి ఆదేశించింది.

డి.ఓ.పి.టి ఆదేశాలను (క్యాట్ )సెంట్రల్ ఆడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్.., తెలంగాణా హైకోర్టు కూడా నిన్న సమర్థించడంతో వీరు తెలంగాణా రాష్ట్రాన్ని వీడ వలసి వచ్చింది. రిలీవ్ అయిన నలుగురు ఐ. ఎ. ఎస్. అధికారుల స్థానంలో ఇంచార్జి అధికారులను తెలంగాణా ప్రభుత్వం నియమించింది. అలాగే ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో విధులు నిర్వహిస్తున్న ఐ.ఏ.ఎస్ అధికారులు. సి.హరికిరణ్ లోతేటి శివశంకర్ . జి. సృజనలను తెలంగాణ ప్రభుత్వానికి రిపోర్ట్ చేయమని హైకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది.

---------------------------

తెలంగాణా రాష్ట్రంలోని మెదక్ జిల్లా శివంపేటలో నిన్న సాయంత్రం జరిగిన రహదారి ప్రమాదంలో ఏడుగురు మరణించారు. మృతులలో నలుగురు మహిళలు ..., ఇరువురు బాలికలు ఉన్నారు. ఉసిరికపల్లి గ్రామం వద్ద వేగంగా వెళ్తున్న ఒక కారు అదుపు తప్పి రహదారి పక్కన చెట్టును డీ కొనడంతో ఈ ప్రమాదం జరిగింది. దీంతో... కారులో ప్రయాణిస్తున్న ఏడు గురు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

======================